క్లుప్తంగా

పరీక్ష కేంద్రంలో వీసీ తనిఖీ



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని పలు పీజీ కళాశాలల్లో బుధవారం మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ మేరకు పీయూలోని పీజీ కళాశాలను వీసీ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, జవాబు పత్రంపై వివరాలు, బార్‌కోడ్ సరిగ్గా ఉందోలేదా చూసుకోవాలని, ఇన్విజిలేటర్‌లు సైన్ చేసే క్రమంలో విద్యార్థి వ్యక్తిగత సమాచారాన్ని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, కుమరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ పాకెట్ల పంపిణీ



నవాబుపేట: మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలందరికి పని చేసేచోట ఓఆర్‌ఎస్ పాకెట్లు అందించినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించామన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఉపాధి సిబ్బందితో కలిసి ప్రారంభించినట్లు ఆయన వివరించారు. కూలీలు సైతం పనులు చేసేందుకు ఉదయం త్వరగా వెళ్లి త్వరగా ఇంటికి చేరుకోవాలని ఆయన సూచించారు. సందర్భంగా ఆయన వెంట ఏపీఓ జ్యోతి, సిబ్బంది జంగమ్మ, పాండు, వెంకటేష్, బుచ్చయ్య, జనార్దన్ ఉన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సిగ్నల్‌గడ్డ ఎస్‌బీఐ ఎదురుగా మంద జయమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత ప్రారంభించారు. వేసవికాలంలో ఉచితంగా అంబలి కేంద్రం ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు జైపాల్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు సతీష్, నందకిశోర్, ప్రశాంత్‌రెడ్డి, శశికిరణ్‌లతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం 10.30గంటల నుంచి 12గంటల వరకు అంబలి అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పారిశ్రామిక శిక్షణకు జేపీఎన్‌సీ ఒప్పందం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌తో జేపీఎన్‌సీ కళాశాల బుధవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు కళాశాల చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల పారిశ్రామిక శిక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తారని, దీని ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మిడ్జిల్: మండలంలోని అయ్యవారిపల్లిలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షులు నరేష్‌నాయక్, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, భీమయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

గండీడ్: గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏపీ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని జంగంరెడ్డిపల్లి, చిన్నవార్వాల్ గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సీసీరోడ్ల నిర్మాణం ప్రారంభించారు. జంగంరెడ్డిపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎంపీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు కాగా, చిన్నవార్వాల్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.5లక్షల నిధులతో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ నర్సింహారావు, బీజేపీ ప్రధాన కార్యదర్శి నరహరి, వెంకటేశ్ ఉన్నారు.

సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



ముదిరాజ్ సంఘం సభ్యులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- మత్స్యకారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని దివిటిపల్లిలో నూతనంగా ఏర్పడిన ప్రాథమిక మత్స్యకార సహకార సంఘం రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలే కాదు, పురుషులు కూడా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదగవచ్చని ముదిరాజ్ సోదరులు నిరూపించారన్నారు. ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొదుపు సంఘాన్ని ప్రోత్సహించడం కోసం లక్ష రూపాయలు విరాళం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనాన్ని ముడా నిధులతో నిర్మిస్తామని, అందుకోసం ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వాలని సంఘం సభ్యులకు సూచించారు. చెరువుల సంరక్షణ కోసం మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా అత్యధిక సంఖ్యలో నిధులు తెచ్చి చెరువులు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దివిటిపల్లిలో పేదవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్, ఆంజనేయులు, మురళీధర్, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుతారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తాగునీటి కోసం ఏర్పాటు చేసిన రూ.2 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ప్లాంట్ ప్రారంభించారు. బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో 180 మంది విద్యార్థులకు సివిల్స్ శిక్షణ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పద్మ, అనురాధ పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల పంపిణీ

పాలమూరు: జిల్లా జనరల్ ఆస్పత్రి ఈఎన్‌టీ విభాగం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రెండు రోజుల నుంచి జనరల్ ఆస్పత్రి ఈఎన్‌టీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వినికిడి యంత్రాలు అవసరం ఉన్న వారికి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్, సతీష్‌కుమార్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో పెంచాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ రూరల్: శిశుగృహ చిన్నారులను ఆహ్లాదకర వాతావరణంలో పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో స్టేట్ హోం ఆవరణలోని శిశుగృహాన్ని ఆమె సందర్శించారు. శిశుగృహంలో వేస్తున్న పెయిటింగ్, చిన్నారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న పార్కు, ఆట వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశుగృహం చిన్నారులకు ఉపయోగపడేలా చిత్రాలు వేయాలని సూచించారు. ప్రతిరోజు పిల్లలను పార్కులో ఆడించాలన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న బాల సదన్ భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులు నాణ్యవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జరీనాబేగం, సీడీపీఓ శైలశ్రీ, డీసీపీఓ నర్మద, శిశుగృహం మేనేజర్ గణేష్‌బాబు తదితరులు ఉన్నారు.

పేదింటి కల నెరవేరబోతోంది

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు
- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి



రంగారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల/రాజాపూర్: కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ మండల కేంద్రంతో పాటు రాజాపూర్ మండలం ఎమ్మెల్యే సొంత గ్రామమైన రంగారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి కావల్సిన ఇసుకను ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. రంగారెడ్డిగూడలో మొత్తం 81 ఇళ్ల మంజూరయ్యాయని, వాటిలో కొన్ని లొకేషన్ మార్పు కావడంతో ఈ సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మచ్చేందర్, హౌసింగ్ డీఈ జేఆర్‌ఎస్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుశ్యంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాములుగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, లక్ష్మీనారాయణగౌడ్, హరిసింగ్, శంకర్‌నాయక్, వెంకట్‌నాయక్, సంజీవ్ ముదిరాజ్, శంకర్ పాల్గొన్నారు.

- జడ్చర్ల మండలంలోని మల్లెబోయిన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ మాడల్ హౌజ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం..

- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



మూసాపేటలో తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర/అడ్డాకుల/చిన్నచింతకుంట: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో కీ.శే.బాల నారాయణ, బాలమ్మ దంపతుల కుమారుడు రాజేందర్, సునిత దంపతులు రూ.10లక్షలతో తరగతి గదిని నిర్మించారు. బుధవారం వారితో కలిసి ఎమ్మెల్యే తరగతి గదిని ప్రారంభించారు. అడ్డాకుల మండలం పొన్నకల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జీఎంఆర్ సేవా సమితి ద్వారా స్టడీ మెటీరియల్ అందజేశారు. కాలినడకతో వచ్చే విద్యార్థులకు ఎమ్మెల్యే సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు

పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత పాలకులు వి ద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించలేదని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. దేవరకద్ర జెడ్పీహెచ్‌ఎస్ లో పదో తరగతిలో 732 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. 58 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కతలప్ప, వైస్ చైర్మన్ హన్మంతరెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంఈఓ బలరాం, ఏఎంఓ శ్రీనివాస్, సీ ఎంఓ బాలుయాదవ్, హెచ్‌ఎం ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. కౌకుంట్ల మండలం అప్పంపల్లిలో జెడ్పీహెచఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు.

జనరిక్ మెడికల్ దుకాణం సందర్శించిన ఎంపీ



పాలమూరు: జిల్లా జనరల్ ఆస్పత్రి ఆవరణలో ఉన్న జనరిక్ మెడికల్ దుకాణాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సందర్శించారు. ట్యాబ్‌లెట్స్, సిరాప్‌లు ఇతర డ్రగ్స్‌ను ఎంపీ పరిశీలించారు. జనరిక్ మందులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయాలు జరపరాదన్నారు. అన్ని రకాల డ్రగ్స్‌ను రోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందుల కాలపరిమితి తరచుగా తనిఖీ చేస్తుండాలని, కాలం చెల్లిన వాటిని విక్రయించరాదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఎంఓ దుర్గా పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ ప్రారంభం



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో బుధవారం వెయిట్ లిఫ్టింగ్ శిక్షణను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్.శ్రీనివాస్, లేబర్‌శాఖ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నవీరయ్య, జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ పాల్గొన్నారు. వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ చంద్రశేఖర్‌గౌడ్ పర్యవేక్షణలో జరుగుతుందని డీవైఎస్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, కోచ్‌లు సునీల్‌కుమార్, అంజద్, కంప్యూటర్ ఆపరేటర్ జి.ఉమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కల్యాణం కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉత్తరపల్లి రామాచారి తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: కేసీదాస్ స్మారకసేవా సంస్థ ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ సనాతన ధర్మ వారధి ఆధ్వర్యంలో ఈనెల 9న స్థానిక వెంకటేశ్వరకాలనీలోని శ్రీలక్ష్మీహయగ్రీవ, శ్రీపంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీసీతారామ కల్యాణ మహోత్సవం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రాలను బుధవారం జిల్లాకేంద్రంలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉమ్మడి జిల్లా హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఉత్తరపల్లి రామాచారి, సనాతన ధర్మ వారధి సంస్థ ప్రతినిధులు భరత్‌కుమార్, వేముల మనోహర్‌రావు, ప్రవీణ్‌కుమార్, రాఘవేంద్రరావు, రామకృష్ణ ప్రసాద్, సునీల్‌కుమార్, శిరీష, దేవాలయ కమిటీ సభ్యులు గోవర్ధన్, మోహన్‌కుమార్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు



మహబూబ్‌నగర్‌లో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న సభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: వాసవి, వనితా క్లబ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బ్రాహ్మణవాడిలోని వాసవి ఫంక్షన్‌హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలు తాంబోల, ఇతర గేమ్స్ ఆడారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ఈసీ బాదం కళావతి, మాజీ ఎంపీపీ వేముల జయశ్రీ, వైద్యులు అపర్ణ, అక్షిత, వనితా క్లబ్ అధ్యక్షురాలు సత్యవతి, కార్యదర్శి కండె మహాలక్ష్మి, కోశాధికారి గుబ్బ లావణ్య, రీజియన్ కార్యదర్శి శ్రీదేవి, సభ్యులు రాధిక, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌లోడ్ సమస్య పరిష్కారం



జడ్చర్ల టౌన్: కావేరమ్మపేట శివారులో ఓవర్ లోడ్ సమస్య తీర్చేందుకు బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా 30 మంది రైతులు పంటలు పండిస్తూ సమస్యను స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, వారు ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏడీ, ఏఈలకు సూచించారు. దీంతో బుధవారం 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. దీంతో ఓవర్‌లోడ్ సమస్య తీరిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



నంచర్లలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్/మహమ్మదాబాద్: కౌకుంట్ల మండలంలోని పేరూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నాగన్న మాట్లా డుతూ ప్రస్తుతం సెల్‌ఫోన్ వినియోగం పెరిగిందని, దాంతో పాటు సైబర్ నేరాలు ఎక్కువ జరిగే అవకా శం ఉందన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, స్నాప్‌చాట్ లాంటి సోషల్‌మీడియాలో వ్యక్తిగత వి వరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహమ్మదాబాద్ ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నంచర్ల గురుకుల పాఠశాల దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ చాలన్లు ఎక్కువగా ఉన్న వాహన చోదకులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ ద్వారా ఎంతో మంది సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తింపులేని కాల్స్‌ను ఎత్తరాదని, నేరస్తులకు ఫోన్‌లో మాట్లాడే చాన్స్ ఇవ్వరాదన్నారు. వాహనాలు నడిపేవారు మద్యం తాగి అతి వేగంగా వెళ్లరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఎస్‌ఐ వెంట సిబ్బంది నజీర్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

బహుజనులకు మంత్రి పదవులు ఇవ్వాలి



కోయిల్‌కొండ: తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 15 మంత్రి పదవులు ఇవ్వాలని బీసీ జనచైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆచార్యపూర్ గ్రామంలో బీసీ కులాల చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం తెలంగాణ రాష్ట్రం నుంచే ప్రారంభించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పదవికి రాజీనామా చేసి బీసీని సీఎం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో వి ద్య, వైద్యం జాతీయం చేయాలన్నారు. సంపదను అన్ని వర్గాలకు సమానంగా దక్కాలన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద హాల్‌టికెట్ల నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు

- జడ్చర్లలో రైలు శబ్దం వల్ల విద్యార్థులకు అసౌకర్యం
- నవాబ్‌పేటలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ నిఘా

సాక్షి, నెట్‌వర్క్: జడ్చర్ల టౌన్‌లో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సిగ్నల్‌గడ్డపై ఐవీరెడ్డి కళాశాల కేంద్రంలో విద్యార్థులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. పక్కనే రైల్వేలైన్ ఉండటం, సిగ్నల్ సైతం సమీపంలో ఉండటంతో రైలు వచ్చిన ప్రతిసారి విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. మొదటిరోజు బాలికల ప్రభుత్వ కళాశాలలో 251మందికి, 6గురు గైర్హాజరయ్యారు. విశ్వవికాస్ కళాశాలలో 438 మందికి గాను, 25మంది గైర్హాజరై 413మంది హాజరయ్యారు. ఐవీరెడ్డి కళాశాలలో 152 మందికి గాను, 4గురు గైర్హాజరయ్యారు. ఉదయ మెమోరియల్ హైస్కూల్‌లో 138కి గాను, 4గురు గైర్హాజరయ్యారు. కో ఎడ్యుకేషన్ కళాశాలలో 318మందికి గాను, ఇద్దరు గైర్హాజరయ్యారు. 35 మంది గైర్హాజరయ్యారు.

- కోయిల్‌కొండ మండల కేంద్రంలో ప్రైవేటు, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 320మంది ఇంటర్ ఫస్ట్‌ఇయర్ పరీక్షలు రాయాల్సి ఉండగా, 5మంది గైర్హాజరయ్యారు.
- నవాబుపేటలో పోలీసుల నిఘా మధ్య ప్రారంభమయ్యాయి. యన్మన్‌గండ్ల జూనియర్ కళాశాలలో 307 మంది విద్యార్థులకు గాను, 301 మంది హాజరయ్యారు. ఇద్దరు పోలీసులు నిరంతరం నిఘాతో పాటు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు.
- మిడ్జిల్‌లో 178 మందికి గాను, 173 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.



జడ్చర్లలో ఐవీరెడ్డి కళాశాల నుంచి పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



కోయిల్‌కొండలో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

రాజాపూర్: ఎంతోమంది మేధావులు, దేశ ప్రధానులు, మంత్రులు, శాస్త్రవేత్తలు ఇలా ఎంతో మంది ఉత్తమమైన పదవుల్లో ఉన్నవారు ఒకనాటి ఉపాధ్యాయుడి శిష్యులేనని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన నాగ య్య వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవమైందన్నారు. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన ఈ వృత్తిలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు నాగయ్యను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ మచ్చేందర్, ఎంఈఓ సుధాకర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు గోపీకాంత్, యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుకపై నిషేధం ఎత్తేయాలి



వినతిపత్రం అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు సమర్పిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాలో రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఇసుక అక్రమ వ్యాపారం నడుస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి ఆరోపించారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్‌తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక దొరకక భవన నిర్మాణ రంగంపై ఆధారపడి పని చేస్తున్న 33 రకాల కార్మికులు ఉపాధి కోల్పోయి పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పనులు దొరకక వలసలు వెళ్తున్నారన్నారు. తాపీ మేస్త్రీలు, ప్లంబర్స్, ఎలక్ట్రీషన్లు, స్టోన్ కట్టర్స్, వెల్డర్స్, వడ్రంగులు, స్లాబ్ మేస్త్రీలు, మిల్లర్లు, పెయింటర్లు ఉపాధి లేక కుటుంబాలను పోషించలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇసుకపై నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ మే సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి ప త్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు సమర్పించారు.